# GOVERNMENT DEGREE COLLEGE, KUPPAM.



Dr J Lakshmi Narayana , Principal

## NEWS LETTER, February-2024

| S. No. | Date | Title of the Activity |
|---|---|---|
| 1 | 09.02.2024 | De-Worming Day |
| 2 | 21.02.2024 | Mathru Bhasha Dinotsavam |
| 3 | 28.01.2024 | Science Day Celebrations |
| 4 | | |
| 5 | | |
| 6 | | |
| 7 | | |
| 8 | | |
| 9 | | |

De-Worming Day 09-02-2024



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలనందు ...

# నులి పురుగుల నివారణ కార్యక్రమం





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 09:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం లో భాగంగా ఈరోజు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పారా మెడికల్ డిపార్ట్మెంట్ మరియు ఎన్,ఎస్,ఎస్ సహకారంతో దాదాపు 350 మంది ప్రథమ సంవత్సరం డిగ్రీ విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు గుడిపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ దుర్గ ప్రసాద్,నర్సింగ్ స్టాఫ్

లోపల వయసున్న ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకుని

# Mathru Bhasha Dinotsavam 21-02-2024

## మాతృభాష ఔనత్యాన్ని వివరించిన డాక్టర్ జింక లక్ష్మీనారాయణ



**గుడుపల్లి, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 21 :** గుడుపల్లి మండల పరిధిలోని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఆంధ్రభారతి తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాష గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. అలాగే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకోవడంలో గల ఆంతర్యాన్ని తెలియజేశారు. అనంతరం తెలుగు భాష అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, ఈశ్వర్ ఆచారి మాట్లాడుతూ తెలుగు భాష ఔనత్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# Science Day Celebrations 28-02-2024

## యువ శాస్త్రవేత్తలకు మార్గదర్శకుడు సర్ సివి రామన్



**గుడుపల్లి, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 28 :** గుడుపల్లి మండల పరిధిలోని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నేషనల్ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ నారాయణమూర్తి సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటితరం శాస్త్రవేత్తలకు సర్ సివి రామన్ మార్గదర్శకుడిగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలి

కుప్పం ఫిబ్రవరి 28 మనం న్యూస్: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జింక లక్ష్మీనారాయణ సూచించారుప్రభుత్వ కళాశాల కుప్పం నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్ అనేది ఒక జీవితంలో ఒక భాగమని విద్యార్థులందరూ సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందించుకోవాలని వైస్ ప్రిన్సిపల్ నారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలు మీద దృష్టి పెట్టాలని విభిన్నంగా ఆలోచన చేసే శక్తి పెంపొందించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గణేస్, శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, అపర్ణ

